మరో
మగాడిపై
మోజు పెంచుకున్న
ఆమె
కట్టుకున్న వాడితో
ఉండలేక పోతోంది
పర్యవసానం ?



# మాస్టర్ ప్లాన్

మల్లిక్

వాళ్ళిద్దరూ పార్కులో ఒక మూలగా పొదవాటున పచ్చికలో కూర్చున్నారు. ఆమె తల వంచుకుని మౌనంగా ఉంది. అతను ఆమెనే చూస్తూ ఏమో ఆలోచిస్తున్నాడు. కొద్దివిముషాలు నిశ్శబ్దంగా దొర్లిపోయాయ్.

"గరం గరం పల్లీ సార్...." బుట్టలో పల్లీలు పట్టుకొచ్చిన కుర్రవాడి కేకతో ఈ లోకంలో పడ్డారు ఇద్దరూ.

"తింటావా లల్లీ...." అన్నాడు అతను.

"వద్దు రాజా...." లలిత తల అడ్డంగా ఊగిస్తూ అంది. ఆమె లోలాకులు వింతగా ఊగాయ్.

పల్లీల కుర్రవాడు వెళ్ళిపోయాడు.


"ఏమైనా మాట్లాడు...."

"ఏం మాట్లాడను రాజా.... నా మనసేం బాగాలేదు.... ఎన్నాళ్ళిలా దొంగ బ్రతుకు సాగించాలి.... ఈ జీవితానికంతే.... నీ దోవ నీది.... నా దోవ నాది "

రాజు నవ్వాడు.

"ఊ.... ఇంకా?...."

"నీకు నవ్వులాటగానే ఉంటుంది. నేనెంత క్షోభ అనుభవిస్తున్నానో నీకేం తెలుసు ఆయనంటే నాకసహ్యం.... కానీ పెళ్ళి అయిపోయింది... ఏం చేస్తాను. ఇన్నాళ్ళూ సర్దుకుపోయాను. కానీ నువ్వు తటస్థపడ్డాక సర్దుకుపోలేకపోతున్నాను. ఆయన ముట్టుకుంటేనే తేళ్ళు జర్రులూ పాకుతున్నట్టు అనిపిస్తుంది... రాత్రిళ్ళు కూడా ఆయన పక్కన పడుకోబుద్దికాదు. పది మంది



మధ్యలో నా మెడలో తాడు బిగించి నా శరీరంమీద హక్కు సంపాదించాడు. ఎన్నిసార్లో వద్దు వద్దని అంటున్నా వినకుండా బలవంతంగా...." లలిత ఆగిపోయింది

రాజు పిడికిళ్ళు బిగుసుకున్నాయ్.

"బ్రూట్ ... ఎంత భార్య అయితే మాత్రం ఇష్టాయిష్టాలతో పని లేదా.... భార్య అయినా సరే...అలా బలవంతంగా చేస్తే అది రేప్‌తో సమానం.... వాడు విన్నా....విన్నా....నేను సహించలేను లల్లీ...."

"నేనేం చెయ్యను....నిస్సహాయురాలిని....కానీ నా మనసు శరీరం రెండూ నీవే కదా.....నీ కౌగిలిలో నేను సర్వం మర్చిపోతాను.... కేవలం నీ స్పర్శ నాకు స్వర్గం కనిపించేలా చేస్తుంది. నాకు ఈ మధ్య మహా భయం పట్టుకుంది. నువ్వు మా యింటికి వస్తుంటే మా చుట్టుపక్కల వాళ్ళు అదో మాదిరిగా చూస్తున్నారు. మన మీద వాళ్ళకి అనుమానం కలిగింది. మనిద్దరిమధ్యా ఇటువంటి సంబంధం ఉందని మా వారికి కూడా అనుమానం

**డిటెక్టివ్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ**

వచ్చిందంటే ఇంక మనం కలుసుకునే అవకాశం ఉండదు. ఆయన నన్ను ఉద్యోగంలోంచి మాన్పించి ఇంట్లోనే కదలకుండా ఉంచేస్తారు.... నిన్ను కూడా ఇంటికి రానీయరు...." లలిత రాజు చేతిని గట్టిగా పట్టుకుని అతని ముఖం లోకి దీనంగా చూస్తూ అంది.

రాజు భ్రుకుటి ముడిపడింది. అతను ఆకాశంలో ఎగిరే పక్షులవంక చూస్తూ చాల సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు.

"మనం విడిపోతామా?...." మళ్ళీ ప్రశ్నించింది లలిత రాజు గడ్డం పట్టుకుని ఊగిస్తూ.

"ఊహూ... అలా ఎన్నటికీ జరగదు ... మనం పెళ్ళి చేసేసుకుందాం...."

"అదెలా సాధ్యం... వారికి నేనంటె విపరీతమైన పిచ్చి.... నా శరీరం అంటే ఆయనకు ఎంత కాంక్షో!! .. దానితో ఎలా ఆడుకుంటారంటే...."

"సరే.... సరే.... ఇంక ఆపు...." రాజు ముఖం జేవురించింది.

లలిత నవ్వుకుంది. "నీకెంత ఈర్ష్యో!...."

"ఈ ఈర్ష్య ఎన్నాళ్ళో ఉండదు.... కొద్ది రోజులలో నువ్వు పూర్తిగా నా స్వంతం అయిపోతావ్‌గా...."

"మా ఆయన నాకు విడాకులు ఇవ్వ డానికి ఒప్పుకోరు.... నీతో సంబంధం ఉందని తెలిసినా ఉద్యోగం మాన్పించి నిన్ను కలవకుండా కట్టుదిట్టం చేస్తారు గానీ విడాకులు మాత్రం ఇవ్వరు .. నేనంటే అంత వ్యామోహం...."

"అందుకనే దానికొక పథకం ఆలో చించాను...." రాజు సీరియస్‌గా అన్నాడు.

"ఏమిటది ?...."

"మీ ఆయనను మనకి అడ్డు రాకుండా తొలగించేయడమే"

"అంటే...."

రాజు వంకరగా నవ్వాడు "పైకి పంపించేద్దాం...."

"అమ్మో... ఈ విషయం పోలీసులకు తెలుస్తే ఇద్దరం జైల్లో పడతాం.... ఇప్పుడు నీ వల్లదక్కే ఈ సుఖంకూడా లేకుండా పోతుంది...."

"మరేం భయంలేదు.... జైల్లో ఇద్దర్నీ ఒకే సెల్‌లో వేయమని జైలు అధికారులను రిక్వెస్టుచేద్దాం...." రాజు పకపకా నవ్వాడు. లలిత బుంగమూతి పెట్టింది.

"ఇప్పుడైనా... అంత సులువుగా పట్టుబడేటట్టు చేస్తామా?.... అందుకే మాస్టర్ ప్లాన్ వేశాను...."

"ఏమిటది?...." లలిత కుతూహలంగా ముందుకువంగి ప్రశ్నించింది.

"చెప్తాను... అన్నట్టు మీ ఆయన ఈ నెల విజయవాడ క్యాంప్‌కి వెళ్తారని అన్నావుగా.... ఎప్పుడు?...."

"ఇరవై నాలుగో తారీఖు...."

"ట్రైన్‌లోనేకదూ వెళ్ళేది ?"

"అవును"

"ట్రైన్ ఎన్ని గంటలకి ఉంది?"

"అర్ధరాత్రి రెండు గంటలకి ..."

"వెరీగుడ్.... అయితే మనపని చాల సులువు అయ్యింది...."

"నాకేం అర్థం కావడంలేదు"

"అట్లాగే అయ్యే లాగే చెప్తాను డియర్...." లలిత బుగ్గమీద చిటిక వేశాడు రాజు.

"ఈ నెల 24 వ తేదీనే నా పుట్టిన రోజున్నమాట.... ఆ రోజు మీ యిద్దరినీ నేను ఇంటికి డిన్నర్‌కి పిలుస్తాను. రాత్రినేను మా యింట్లో మీ కోసం ఎదురుచూస్తూ ఉంటాను మీ యింట్లో మీరిద్దరూ మా యింటికిరావడం కోసం తయారై రెడీగాఉంటారు. బయలుదేరే సమయంలో నీకు సడెన్‌గా విపరీతమైన తలనొప్పి వస్తుంది 'నేను రాలేనండీ.... మీరు ఒక్కరే వెళ్ళిరండి....' అని నచ్చజెప్పి ఆయనను పంపిస్తావ్...."

"ఒక్కరే ఎందుకూ ?.. నేమా రావచ్చుగా ?...."

"వద్దులే.... వెర్రాడికి నువ్వంచే వెర్రి వ్యామోహం. మొన్న లక్షీపతి వాళ్ళింట్లో జరిగిన పార్టీలో చూశానుగా.... తన ప్లేట్లోవన్నీ నీకు తినిపించడం...."

లలిత నవ్వింది. "నీ ముగబుద్ధి పోనిచ్చుకున్నావ్ కాదు ... ఆ ఖర్మ రోజేగా.... ఆ ఒక్క రోజూ జెలసీని దిగమింగు...."

రాజు అసహనంగా కదిలాడు

"అందుకే నీ బుర్ర ఇంకా ఎదగాల్సి ఉంది. అతను తినేదాంట్లో విషం

## పరిచయం



మల్లిక్

సాహిత్యం చిత్రలేఖనం రంగాలలో ఎనిమిదేళ్ళనుండి పరిచయం. వివిధ పత్రికలలో కథలు, రేడియోలో ముప్పయి వరకూ నాటికలు ప్రచురణ, ప్రసారం అయ్యాయి. ఆంధ్రభూమి వారపత్రికలో దాదాపు మూడేళ్ళనుండీ 'చిట్టి' కార్టూన్ శీర్షికను నిర్వహిస్తున్నారు. హిందుస్తానీ సంగీతం (సితార్) లో, 'సంగీత్ విశారద' డిగ్రీ ఉంది. హైదరాబాదు రేడియో కేంద్రంలో అయిదేళ్ళు పనిచేసి రాజీనామాయిచ్చి, ఆంధ్రా బ్యాంకులో ప్రస్తుతం పనిచేస్తున్న ఈయనకి సంగీతంలో ఒకస్థాయికి చేరుకోవాలని తీవ్రమయిన కోరిక.

కలవబోతున్నాను.... వాడు నీకు అది తినిపిస్తాడు నువ్వుకాదు-కూడదు అని తప్పించుకోలేవు ఆ సమయంలో.... అంతేకాకుండా వాడు ఎలకలా గిలగిలా తన్నుకునిచావడం నువ్వు చూడలేవు .."

"నాకెందుకో చాల భయంగా ఉంది...." దడదడ కొట్టుకుంటున్న గుండెలమీద చెయ్యి వేసుకుని అంది లలిత.

"భయమేమీలేదు.... అంతా సవ్యంగానే జరిగిపోతుంది.... వాడు చచ్చిన తరువాత నేను నీకుఫోన్‌చేస్తాను నువ్వు ఆటోలో వెంటనే మా యింటికివచ్చెయ్ .... తరువాత ఇక్కడకు మీ ఆయన వచ్చిన కార్లోనే ఊరు అవతల పొలం మధ్యలోఉన్న మీ గెస్టుహౌసుకి వెళ్ళి అక్కడ శవాన్ని పాతేద్దాం...."

"అర్థరాత్రి పన్నెండు గంటల తరువాత మనిద్దరం మీ యింటికి వెళ్దాం చుట్టు పక్కలవాళ్ళు కారు శబ్దం విని మీరిద్దరే ఇంటికి వచ్చారని అనుకుంటారు.... తరువాత మళ్ళీ రెండు గంటలకి మీవారి పేరుమీద ఉన్న టిక్కెట్టుతోనే రైలు ఎక్కి నేను విజయవాడ వెళ్ళి అక్కడ హోటల్లో గది తీసుకుని ఒకరోజు ఉండి ఇక్కడికి వచేస్తాను. ఇక్కడేమో నువ్వు విజయవాడ వెళ్ళి రెండు రోజుల్లో తిరిగి రావలసిన మీ ఆయన వారం రోజులైనా తిరిగి రాలేదని.... విజయవాడలోని ఆయన ఆఫీసు బ్రాంచికి ఫోన్ చేసి కనుక్కుంటే అక్కడ కూడా లేడని తెలిసిందనీ పోలీసులకు కంప్లయింట్ ఇస్తావ్.... పోలీసుల ఇన్వెస్టిగేషన్ మొదలవుతుంది. మీ ఆయన రైల్లో ప్రయాణించినట్టు ఉంటుంది విజయవాడ వెళ్ళిన తరువాత ఏమయ్యాడో పోలీసులకు అంతు చిక్కదు. మీ చుట్టుపక్కలవాళ్ళు మీ ఆయన దేశాంతరాలు పట్టి వెళ్ళాడనో.... ఏ సన్యాసుల్లోనో కలిశాడనో లేదా ఎక్కడో దిక్కులేని చావు చచ్చాడనో అనుకుంటారు.... మరో విషయం.... ఆయన విజయవాడకు. కూడా పదివేల రూపాయల క్యాష్ కూడా తీసుకెళ్ళాడని పోలీసులకి చెప్పు... ఆ క్యాష్ గురించిఎవరైనా ఆయనను హత్యచేసి ఉండొచ్చని కూడా పోలీసులు భావిస్తారు...." చెప్పడం ఆపి ఊపిరి తీసుకున్నాడు రాజు.

లలిత నిలువు గుడ్లేసుకుని రాజుని చూస్తూ కూర్చుంది.

"కానీ మనం తీసుకోవలసిన జాగ్రత్త ఒకటి ఉంది మీ వారు చచ్చిన తరువాత మనం కొన్నాళ్ళపాటు కలుసుకోవడం మానేయాలి.... లేదా అనవసరంగా అందరికీ అనుమానం కలిగించిన వాళ్ళం అవుతాం...."

"కొన్ని రోజుల తరువాత మనం పెళ్ళి చేసుకుంటే అప్పుడైనా అందరికీ అనుమానం వస్తుందిగా...."

"దానికీ మార్గం ఆలోచించి పెట్టాను.... కొన్ని రోజుల తరువాత నువ్వు ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తాలోని మీ అమ్మా వాళ్ళింటికి వెళ్ళిపోతావ్. ఈలోగా నేను ఏ

ఢిల్లీకో, బొంబాయికో ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాను.... కొద్ది రోజుల తరువాత మీ అమ్మానాన్నలను కలిసి నిన్ను పెళ్ళి చేసుకుంటానని చెప్తాను.... కూతురి జీవితం బాగుపడుతుందంటే ఏ తల్లిదండ్రులు కాదని అంటారు...." రాజు నవ్వాడు.

లలిత తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది. ఆమె కళ్ళు మిలమిల మెరిశాయ్. "రాజు... నా రాజు నా స్వంతం అయిపోతున్నాడు" అంటూ అతని చేతిని మెత్తగా నొక్కింది.

రాజు ఒంట్లో కరెంటు పాకినట్టు అయ్యింది. చటుక్కున ముందుకు వంగి పెదాలమీద ముద్దు పెట్టుకున్నాడు.

"ఏయ్.... ఎవరైనా చూస్తారు...."

"పొద అడ్డు ఉందిగా...." అంటూ మళ్ళీ మోహం మీదికి వంగాడు. ఆమె చేతులు రెండూ అతని మెడచుట్టూ పెనవేసుకున్నాయి.

"ఈ లేత పెదాలు.... ఈ నునుపు చర్మం.... మెత్తని శరీరంలోని వచ్చే ఈ పరిమళం.... మెత్తని గుండెలు.... పొత్తి కడుపు.... వీటన్నింటికోసం ఏమైనా చెయ్యొచ్చు...." అనుకున్నాడు రాజు.

"ఎవరో ఇటే వస్తున్నారు...."

రాజు చేతుల్లోంచి విడిపించుకుంది లలిత.

"అన్నట్టు మీ వారికి ఏమంటే ఎక్కువ యిష్టం?...."

"ఎందుకు?...."

"ఆఖరిరోజు అన్నీ యిష్టమైనవి తినిపించి పైకి పంపుదామని...." రాజు గట్టిగా నవ్వాడు. లలితకూడా అతని నవ్వుతో శృతి కలిపింది.

"ఆయనకి బిర్యానీ అంటే యిష్టం... చేపల కూరన్నా ప్రాణం.... ఇంట్లో ఫ్రిజ్‌లో మజా బాటిల్సు పెట్టుకుని ఎప్పుడూ తాగుతూ ఉంటారు.... జీడిపప్పులన్నా కూడా చాల యిష్టం...."

అప్పుడే చీకటి పడుతూ ఉంది. రాజూ లలితా ఇద్దరూ లేచి నిలబడ్డారు.

* * *

ఆ రోజు 24వ తారీఖు.

---

## నిండుకున్నాయి



నెలాఖరు రోజుల్లో బియ్యం అయ్యిపోగా అండాళు భర్తతో

"ఏమండీ బియ్యం నిండుకున్నాయండీ" అంది.

"అదికూడా నాతో చెప్పాలా ఏం? మరో డబ్బాలో పొయి. మర్చిపోయాను ఈ రోజు పులిహోర చెయ్యి మా స్నేహితుడు భోజనానికొస్తున్నాడు" అన్నాడు తీరిగ్గా ఆ భర్త.

గుంటి రామ్‌గోపాల్‌శర్మ (కళ్యాణదుర్గం)

రాజు చేతివాచీ వంక చూశాడు. ఎనిమిది గంటలైంది. సుధీర్ ఏ నిమిషంలో అయినా రావచ్చు.

ఫోన్ మోగింది. రాజు రిసీవర్ ఎత్తాడు. "హలో.... రాజు స్పీకింగ్...."

"హలో రాజూ.... నేను."

"లలితా.... ఏమిటి ఇప్పుడు ఫోన్ చేశావ్...."

"ఆయన ఇప్పుడే మీ యింటికి బయలుదేరారు.... అది చెప్దామనే...."

"వెరీగుడ్.... నీకేం ట్రబులు ఇవ్వలేదు కదా?"

"ఎందుకు ఇవ్వలేదూ.... తల నొప్పి అన్నా వినకుండా నన్ను కూడా రమ్మని ఒకటే బలవంతం చేశారు... మాత్ర ఏదైనా వేసుకుంటే మీ యింటికి వచ్చేసరికి అదే తగ్గిపోతుందని అన్నారు. నేను రాలేనని చెప్పాను.... అసలు అతను నీకు స్నేహితుడు—నువ్వు లేకుండా నేను ఒక్కడినే వెళ్తే ఏం బావుంటుంది?.... నేను కూడా మానేస్తాను అన్నారు. నేను కోప్పడ్డాను... అతను మన కోసం ఎరేంజిమెంట్సన్నీ చేసుకుని ఎదురు చూస్తుంటాడు.... వెళ్ళకపోతే బావుండదని నచ్చచెప్పి పంపించాను...."

"ఇక్కడికి వచ్చిన తరువాత అతని సంగతి నేను చూసుకుంటాలే...."

"రాజూ జాగ్రత్త.... నాకేమిటో భయంగా ఉంది...."

"ఏం ఫరవాలేదు....అంతా సవ్యంగానే జరిగిపోతుంది... తరువాత నీకు ఫోన్ చేస్తాను. వెంటనే వచ్చెయ్... ఇప్పుడే తయారయి రెడీగా ఉండు.... ఆలశ్యం చెయ్యడం మంచిది కాదు... ఇంక పెట్టేస్తున్నాను...."

"జాగ్రత్త...." మరోమారు లలిత హెచ్చరించింది.

"అలాగే...." రాజు ఫోను పెట్టేశాడు.

గదిలోకి రంగయ్య వచ్చాడు.

"అన్నీ తెచ్చావా ...."

"తెచ్చానయ్యా.... చికెన్ బిర్యానీ, చేపలకూరా, ఎగ్ ఫ్రైడ్ రైసూ, కైమా కూరా ఇంకా ముజాగాబిల్బా.... వేయించిన జీడిపప్పూ. పప్పూ.... అన్నీ తెచ్చానయ్యా...."

"ఏ హోటల్ నుంచి తెచ్చావ్?...."

"హోటల్ అశోకా నుంచి తెచ్చానయ్యా ...."

"అన్నీ డైనింగ్ టేబుల్ మీద పేట్సులో సర్ది నువ్వు ఇంటికి వెళ్ళిపో .."

"మరి వడ్డించడానికి ఉండొద్దయ్యా?...."

"అక్కర్లేదు... నేను చూసుకుంటాను"

రంగయ్య అర్థవంతంగా నవ్వుకున్నాడు. ఏ అమ్మాయినో ఇంటికి తెచ్చుకునేటయితే తనను అలా పంపించెయ్యటం అయ్యగారికి అలవాటే.

రాజు బాగా ఆస్తి ఉన్నవాడు. పెళ్ళి కూడా అయింది. రెండేళ్ళ క్రితం అతని తల్లి దండ్రులు అందరం కలిసి శ్రీశైలం వెళ్దాం అని అన్నారు. కానీ ఆఫీసులో తనకు పని చాల ఉందని, వాళ్ళనే వెళ్ళమని తను ఊళ్ళోనే ఉండిపోయాడు.

అతని భార్య సుచిత్ర. తల్లిదండ్రులూ ముగ్గురూ కలిసి శ్రీశైలం వెళ్ళారు. వారిలో కారుకి ఏక్సిడెంటు అయి ముగ్గురూ అక్కడికక్కడే మరణించారు. అప్పటినుండీ ఆ యింట్లో రాజు ఒక్కడే ఉంటున్నాడు

"అన్నీ సర్దేశానయ్యా...." అంటూ రంగయ్య వచ్చి చెప్పాడు.

"సర్లే ... నువ్వెళ్లు.... రెండు రోజుల వరకూ రానక్కర్లేదు...."

"అలాగేనయ్యా ..."

రంగయ్య వెళ్ళిపోయాడు.

రంగయ్య వెళ్ళిన అయిదు నిమిషాలకు సుధీర్ వచ్చాడు

"హాపీ బర్త్ డే టూ యూ...."

చేతిలోని పాకెట్ రాజుకి అందించాడు

"థాంక్స్...ఇంత సేపూ మీకోసమే ఎదురుచూస్తున్నాను. లలిత ఏదీ?"

"సారీ రాజుగారూ! లలితకు సడెన్గా తలనొప్పి వచ్చింది. చాల ఎక్కువగా వుంది ఇంట్లోనేపడుకునివుంది మిమ్మల్ని ఏమీ అనుకోవద్దని చెప్పమంది..."

"అరెరె.... మీరిద్దరూ కలిసివస్తే బాగుండేదికదా.... పాడు తలనొప్పి.... పార్టీని పాడుచేసింది."

"పోనీలెండి. మరోసారి మీ యింటికి ఇద్దరం కలిసే భోజనానికి వస్తాం...." సుధీర్ నవ్వుతూ అన్నాడు.

"అన్నట్టు పార్టీకి ఇంకెవర్నీ పిలవ లేదూ?"

"లేదండీ. అసలు నేను ఎక్కువగా ఎవరితోనూ కలిసే మనిషిని కాను. నాకు ఆత్మీయులు ఎవరైనా వుంటే అది మీరిద్దరే. ఆఫీసులో మా సెక్షనులో వాళ్ళకి స్వీటుని పంచానులెండి."

హాల్లో కూర్చుని ఇద్దరూ ఒక అర గంటసేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడుకున్నారు.

"ఇంక భోజనానికి లేద్దామా?"




## రైలు లేటయితేనే మంచిది

స్వీడన్‌లోని రైల్వే సంస్థ ఇటీవల ఓ నిర్ణయాన్ని తీసుకొంది. ఏ రైలు అయినాసరే.... ఎటువంటి సందర్భంలోనయినా లేట్ అయితే.... ప్రయాణీకులకు నష్టపరిహారాన్ని చెల్లిస్తుందట. రైలు ఎంత ఆలస్యం అయితే...ఆ సమయానికిగానూ అయ్యే ప్రయాణ ఖర్చుల్ని ఇస్తారని ఆ సంస్థ వెల్లడించింది. ఒకవేళ రైలు లేటవడం వల్ల .... విమానమో.... బస్సో....మనం అందుకోలేకపోతే, ఆ తర్వాత అవి దొరికేవరకూ అయ్యే ఖర్చుల్ని కూడా రైల్వే సంస్థే భరిస్తుంది. మరి ఈ పద్ధతి ప్రవేశపెడితే ... రైల్వేలకు ఖర్చుతప్ప ఆదాయం ఉండదేమో—

- ఆర్కే మన్

"ఓ.... నేను రెడీ. నేను ఇంటికి త్వరగా వెళ్ళి కాస్త రెస్టు తీసుకుని మళ్ళీ బయలు దేరాలి...."

"ఎక్కడికి?"

"ఈ వేళ రాత్రి రెండు గంటల బండికి నేను ఆఫీసు పనిమీద విజయవాడ వెళ్తున్నాను"

"ఓహ్... ఊరువెళ్ళే పని వుంచుకుని నాకోసం వచ్చారన్నమాట! చాలా థాంక్స్. ఉండండి.... ఒక్క నిమిషంలో వస్తాను."

రాజు డైనింగ్ హాల్లోకి వెళ్ళి టేబులు మీద ప్లేట్లలో తినుబండారాల్ని సర్దేశాడు. రెండు మజా బాటిల్సు మూతలు తీసి, జేబులోంచి చిన్న పొట్లంతీసి అందులోని విషం సీసాల్లో వేశాడు.

"రండి.... భోజనం చేసేద్దాం...." హాల్లోకి వచ్చి సుధీర్‌తో అన్నాడు రాజు.

ఇద్దరూ డైనింగ్ టేబులు దగ్గర కూర్చున్నారు.

"అన్నీ నాకిష్టమయిన పదార్థాలే తెప్పించారే!" తినుబండారాలవంక చూస్తూ అన్నాడు సుధీర్.

"మీకు ఇవన్నీ యిష్టమని లలిత నాకు చెప్పింది" అన్నాడు రాజు, ఆయన ప్లేట్లో కాస్త బిర్యానీ వడ్డిస్తూ.

"మీ పనివాడు లేడా?"

"వాడికి జ్వరంగా వుంటే నేనే వెళ్ళి పొమ్మని చెప్పాను".

ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ భోజనం ముగించారు.

"మజా తాగండి" బాటిల్సు సుధీర్ ముందు పెడుతూ అన్నాడు రాజు.

"నాకు మజా అంటే యిష్టమేగానీ ఇప్పుడు భోజనం ఎక్కువైపోయింది. ఖాళీ స్థలం లేదు" అన్నాడు సుధీర్, పొట్ట తడుముకుంటూ.

"మీకు చాలా యిష్టమని ఇంట్లో లేకపోతే జ్వరంతో వున్న రంగయ్యను పంపించి తెప్పించాను కాస్తైనా, ఫరవా లేదు. తీసుకోండి" రాజు ప్రాధేయపూర్వకంగా చూశాడు.

"సర్లెండి! కానీ రెండూ నాకెందుకూ? ఒకటి మీరు తీసుకోండి"

"ఆ రెండూ మీకోసమే తెప్పించాను"

"మజా అంటే నాకు చాలా ఇష్టం.... మరొకప్పుడయితే నాలుగు బాటిల్సు తాగమన్నా తాగేవాడినే.... ప్రస్తుతం ఖాళీ లేదు ...మీరు ఒకటి తీసుకోండి"

"నాకు మజా అంటే యిష్టంలేదు.... నేను థమ్స్ అప్ తాగుతాను" రాజు లేచి వెళ్ళి ఫ్రిజ్‌లోంచి థమ్స్ అప్ తెచ్చుకున్నాడు. రాజు థమ్స్ అప్ తాగాడు.

సుధీర్ బాటిల్ లోని మజా ఖాళీ చేసేశాడు.

"చాలా థాంక్సండీ రాజుగారూ.... కమ్మని భోజనం పెట్టారు"

రాజు చిరునవ్వు నవ్వాడు.

"అబ్బా! గుండెల్లో మంట కడుపులో పేగులు తెగిపోతున్నట్టు వుంది" గుండె పట్టుకుని సుధీర్ ముందుకు వంగుతూ అన్నాడు

రాజు కళ్ళు మెరిశాయ్.

సుధీర్ కళ్ళు ఎర్రబారాయి. ముఖం అంతా కందిపోయింది. ముఖంనిండా చెమటలు పట్టాయి. పెదాలు వణకడం

మొదలుపెట్టాయి. బాధపడుతూ టేబులు మీద ధనేలుమని పడ్డాడు. అతను ఖాళీ చేసిన పింగాణీ ప్లేట్లు క్రిందపడి ముక్కలు అయ్యాయి. జగ్గు తిరగబడి టేబులంతా నీళ్ళు వలికిపోయాయి. సుధీర్ కుర్చీలోంచి క్రిందపడి, బాధతో మెలితిరిగిపోతూ నేలమీద దొర్లసాగాడు. అలా ఒక అయిదు నిమిషాలు దొర్లిన తరువాత నేలమీద నిశ్చలంగా పడిపోయాడు.

రాజు హాల్లోకి వెళ్ళి లలితకు ఫోన్ చేశాడు.

"హలో లల్లీ.....నేను: పనయిపోయింది నువ్వు వెంటనే వచ్చెయ్"

"ఇప్పుడే వస్తున్నా రాజూ."

రాజు ఫోన్ పెట్టేసి లలితకోసం ఎదురుచూడసాగాడు. పదిహేను నిమిషాల్లో వచ్చింది

"క్విక్ ... పద: మనం శవాన్ని కారు డిక్కీలోకి చేర్చాలి....ఉండు.... వీధిలో ఎవరయినా వున్నారేమో చూసి వస్తాను"

రాజు బయటికి వెళ్ళి వరండాలో నిలబడి రోడ్డుమీద ఎవరూ తిరగడం లేదని గమనించి, వరండాలో లైటు ఆర్పేసి లోపలికి వచ్చాడు

ఇద్దరూ డైనింగ్ రూములోకి వెళ్ళారు. సుధీర్ బోర్లాపడి వున్నాడు. రాజు ముందుకువంగి, సుధీర్‌ని వెల్లకిలా తిప్పాడు.

సుధీర్ కళ్ళు బయటికి వచ్చేసి వున్నాయి. ముఖం ఇంత లావుగా ఉబ్బి ఉంది. నాలుక భయంకరంగా బయటికి చాపబడి వుంది నోట్లోంచి రక్తం కారి మెడదగ్గర బంకలా చేరింది. ఆ గాజు గుడ్లు తననే చూస్తున్నట్టు అనిపించింది రాజుకి. అతని వెన్నులో చలిపుట్టింది. సుధీర్ భయంకరంగా తన్నుకుని చావడం అతని కళ్ళముందు కదలాడింది. రాజుకి కళ్ళు తిరిగి కింద పడిపోయాడు.

"రాజూ....రాజూ....ఏమయింది:"

లలిత కంగారుగా రాజును కుదిపింది.


"ఓహ్...కళ్ళు తిరిగినట్టున్నాయ్:"

డైనింగ్ టేబులుమీద మంచినీళ్ళ కోసం చూసింది లలిత. ఖాళీగ్లాసులు, జగ్గు తిరగబడి నీళ్ళన్నీ వలికిపోయివున్నాయి

'మజా బాటిల్ :....'

గబగబా మజా బాటిల్ అందుకుని రాజు తలను ఒళ్ళో పెట్టుకుని, నోరు తెరిచి నెమ్మదిగా మజా రాజుకు పట్టింది లలిత.

*



## నగ్నంగా కెమెరా

తెలుగులో చరిత్రను సృష్టించిన 'మరో చరిత్ర' హిందీలో షూటింగు జరుపుకుంటోంది. ఆ చిత్రంలోని హీరో కమల్‌హాసన్ గోవా సాగర తీరంలో నగ్నంగా జుత్తు విరబోసుకుని తిరిగే 'హిప్పీ'లను తన కెమెరాతో క్లిక్ మనిపిస్తున్నాడట. ఇలా ఎంతా నగ్నత్వమే....?

—వీక, రావు